

దండేపల్లి : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్ రావు



ఆసిఫాబాద్ : జిల్లా కేంద్రంలోని పొట్టిశ్రీ రాములు చౌక్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చెన్నూర్ రూరల్ : బలిజవాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంచిర్యాల రెడ్డికాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



# వాడవాడలా పూల వసంతం

- ప్రధాన కూడళ్లలో ఆడిపాడిన మహిళలు
- కోలాటాలతో అలరించిన యువతులు
- వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటూ సంతోషం
- పోయిరా గౌరమ్మా.. అంటూ వీడ్కోలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నిర్మల్ అర్బన్ : తమ నివాసంలో చిన్నారితో కోలాటం ఆడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



బెజ్జూర్ : కుకుడ వాగు వంతెనపై నెత్తిన బతుకమ్మలతో యువతులు, మహిళలు



శ్రీరాంపూర్ : మహా బతుకమ్మ వేడుకలో సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి, మహిళలు

జైపూర్ వేంకటేశ్వర ఆలయంవద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. ఉదయం నుంచి తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడబిడ్డలు సాయంత్రం వేళ ప్రధాన కూడళ్లలో పెట్టి ఆడిపాడారు. కోలాటాలతో హోరెత్తించారు. కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆయన సతీమణి రమాదేవి వేడుకల్లో పాల్గొన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్, సబ్ జైల్, పొట్టిశ్రీ రాములు చౌక్, పైకాజీనగర్‌లో మహిళలు బతుకమ్మ ఆడారు. అనంతరం పెద్దవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ స్వామి ఆలయం, గౌతమినగర్ కోదండరామాలయం, సాయిబాబా ఆలయం, తెలంగాణ చౌరస్తా, రెడ్డికాలనీ, ఎన్‌టీఆర్ నగర్, రాంనగర్, ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద బతుకమ్మ ఆడారు. యువతులు డీజే చప్పుళ్ల నడుమ.. కోలాటా నృత్యాలతో హోరెత్తించారు. రాళ్లవాగు, రాముని చెరువు, హమాలీవాడ కట్టపోచమ్మ చెరువు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకొని.. పసుపు, కుంకుమలను పెట్టుకున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ, కౌన్సిలర్లు, నాయకులు బతుకమ్మల వేడుకల్లో పాల్గొన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని తిలకించారు. ఆయా చోట్ల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



మంచిర్యాలలో బతుకమ్మలతో మహిళలు..

వాగుల వద్ద గౌరమ్మకు పూజలు చేసి వాయినం ఇచ్చుకుటున్న మహిళలు

చెన్నూర్ టౌన్ : బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతున్న మహిళలు, యువతులు



మందమర్రి భగత్‌సింగ్ నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాళ్ల వాగులో బతుక్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



ఎస్పీఎం మైదానంలో బతుకమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప దంపతులు



మంచిర్యాల విశ్వనాథ స్వామి దేవస్థానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఆసిఫాబాద్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో..



బెజ్జూర్ : కుకుడ వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు



# అల్లరి

ALLARI



## విజయదశమి

కథ

**పూర్వం** మహిషాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి తీవ్రమైన తపస్సు చేశాడు. ప్రత్యక్షమైన బ్రహ్మ.. ''ఏ వరం కావాలో కోరుకో!'' అన్నాడు. దానికి మహిషుడు.. ''నాకు ఏ పురుషుడి చేతిలోనూ మరణం లేకుండా వరం ఇవ్వు స్వామీ!'' అని కోరుకున్నాడు. బ్రహ్మ ''తథాస్తు!'' అనడంతో.. మహిషుడికి ఎక్కడలేని అహంకారం పెరిగిపోయింది. ఈ వరం కోరుకోవడం వెనుక మహిషాసురుడి ఉద్దేశం.. ఆడవాళ్లు తనను ఏమీ చేయలేరనే అహంకారమే! కానీ, ఆ అహమే తనను అంతం చేస్తుందని అతడు తెలుసుకోలేకపోయాడు. వరం పొందిన మహిషుడు దేవతలను, ప్రజలను హింసించేవాడు. దాంతో వారంతా త్రిమూర్తుల దగ్గరికి వెళ్లి మొరపెట్టుకున్నారు. అప్పుడు బ్రహ్మ – విష్ణు – మహేశ్వరులు.. ''మేము మహిషుణ్ని అంతం చేయలేము. అది బ్రహ్మ ఇచ్చిన వరం! కానీ, ఒక మహిళ చేతిలోనే మహిషుడు అంతమవుతాడు!'' అని చెప్పారు. దాంతో ఇంద్రాది దేవతలంతా కలిసి త్రిమూర్తుల సహాయంతో.. 18 చేతులు కలిగిన ఒక స్త్రీ శక్తి రూపాన్ని సృష్టించారు. ఆ శక్తికి విష్ణుమూర్తి సుదర్శన చక్రాన్ని, శివుడు త్రిశూలాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని సమర్పించారు. అలా దేవతలంతా తమతమ ఆయుధాలను ఆ శక్తికి సమర్పించారు. అలా 18 చేతుల్లో మారణాయుధాలను ధరించిన ఆ శక్తే.. దుర్గామాతగా అవతరించింది. ఈ ఆయుధాలకు తోడు అత్యంత శక్తి గల వాహనం సింహాన్ని కూడా సమర్పించారు. అలా సకల ఆయుధాలతో మహిషాసురుడితో యుద్ధం ప్రారంభించింది దుర్గాదేవి. ఆ యుద్ధం తొమ్మిది రోజులు సాగింది. చివరికి అమ్మవారు పదో రోజున మహిషుణ్ని సంహరించింది. యుద్ధం చేసిన ఆ తొమ్మిది రోజులే దేవీ నవరాత్రులుగా మారాయి. మహిషుణ్ని సంహరించినందున, దుర్గామాత విజయానికి గుర్తుగా.. పదోరోజు విజయదశమిగా మారింది. దశమి రోజున విజయం సిద్ధించింది కాబట్టి.. ప్రజలంతా ఈ రోజును విజయదశమిగా జరుపుకొంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తే.. దసరా పండుగ.

## రంగులేయండి

కింద ఇచ్చిన 'రావణ దహనం' బొమ్మకు రంగులేయండి.





## తెలుసుకుందాం


1. రామాయణంలో రావణుడిపై విజయం సాధించడానికి రాముడు ఏ పూజ చేశాడు?
   – దుర్గాపూజ
2. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లేముందు తమ ఆయుధాలను ఏ చెట్టుపై ఉంచారు?
   – శమీ వృక్షం (జమ్మి చెట్టు)
3. దసరా పండుగను మొత్తం ఎన్ని రోజులు జరుపుకొంటారు?
   – పది రోజులు



## శ్లోకం

శమీ శమయతే పాపం
శమీ శత్రు వినాశనం
అర్జునస్య ధనుర్ధారి
రామస్య ప్రియదర్శిని॥


## మంచిమాట



ధనం రూపంలో లక్ష్మీదేవి ప్రపంచాన్ని పోషిస్తున్నది. జ్ఞానం రూపంలో సరస్వతీ మాత ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తున్నది. శక్తి రూపంలో దుర్గామాత ప్రపంచాన్ని నడిపిస్తున్నది. కాబట్టి, వేర్వేరు రూపాల్లో కనిపించినా.. ఈ ముగ్గురూ ఒక్కరే. ఆమే.. అందరికీ జగన్మాత!

## విటిర్ హ్యాండ్స్

ఏనుగుల యోగేందర్
ఖమ్మం



## చెప్పుకోండి

దసరా పండుగ రోజున ఈ పిట్టను చూడటం శుభ సూచకంగా భావిస్తారు. ఇంతకీ ఇది ఏ పిట్ట?



జవాబులు :

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com